8

రవీంద్ర సాహిత్యము

కాళిదాసు

విజయవాణి గ్రంథాలయము

C I

గురుదేవుని గ్రంథమాల : 2

వెల : 0-13-0

కాళిదాసు

— స్మరణ

శ్రీ రవీంద్రనాథ ఠాకూరు

అనువాదకులు :

బెజవాడ గోపాలరెడ్డి

★

ప్రథమ ముద్రణము : ఏప్రైల్ ౧౯౫౪

సర్వహక్కులు అనువాదకునివి.

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారిచే అనువదింపబడి
ప్రచురింపబడిన రవీంద్రుని పుస్తకములు.

౧. దేవయాని - చిత్రాంగద
౨. ఆరు నాటికలు
౩. ఊర్వశి
౪. విసర్జన
౫. మాలిని
౬. ప్రకృతి ప్రతీకారము
౭. కాళిదాసు

ప్రచురింపబడనున్నవి :

తాజ్‌మహల్
కథలు - కల్పనలు
నైవేద్యము
లిపిక

ప్రాప్తి :

త్రివేణి పబ్లిషర్సు,
బందరు.

వెంకట్రామా అండ్ కో,
విజయవాడ.

ప్రేమగౌరవములతో

ఆత్మీయులు

మృదుస్వభావులు

దానకర్ణులు

పండితజనపోషకులు

కీర్తిశేషులు

శ్రీ రేబాల పట్టాభిరామరెడ్డిగారికి

౨౦-౧-౧౯౧౧ — ౩-౧-౧౯౪౦

సీ॥ మోహనాకారుండు ముదితాననాబ్జుండు
బాలార్కతేజుఁ డందాలరాజు
నవనీత హృదయుండు ప్రవిమలశీలుండు
భూరితరత్యాగి పుట్టుభోగి
అతిరమ్యవేషుండు చతుర సంభాషుండు
సాకృతిప్రేమ మర్యాదసీమ
సర్వోత్తమగుణి నిగర్వశిఖామణి
సరసమూర్తి వదాన్య చక్రవర్తి
భువన దీనార్థి జన కల్పభూరుహమ్ము
అఖిల లలిత కళోపాస కాశ్రయమ్ము
ధరణి నాదర్శ మిత్ర చింతామణి యనఁ
బ్రబలె రేబాల పట్టాభిరామరెడ్డి॥

—శ్రీ గుట్టం సుబ్బరామయ్య

π

V

విన్నపము

శ్రీ రవీంద్రుడు చిన్నతనముననే కాళిదాసుని గ్రంథములు పఠించెను. కాళిదాసుని ఉద్దేశించి వాఁడు రచించిన పద్యములను అనువదించి ఒకేచోట చేర్చి ఈ గ్రంథమున ప్రచురింప సాహసించుచున్నాను. ఛందస్సు నియమములు లేని గద్యపద్యము లివి.

౧౮౮౦ సం॥ లో రచించిన పద్యము 'మేఘదూత'. అప్పటికి రవీంద్రునికి ౨౬ సం॥ ల వయస్సు. ౧౮౮౬ సం॥ లో 'ఆ కాలము' అను పద్యమును 'నవరత్నమాలయందు దశమరత్నమును అయి యుందును' అనుచు ప్రారంభించిరి. కాళిదాసునియెడల గల భక్తిశ్రద్ధలను యిందు కానవచ్చును.

మహేశ్వరుని ఆస్థానకవి కాళిదాసని, కాళిదాసే స్వయముగ కుమారసంభవమును పార్వతీ పరమేశ్వరులకు చదివి వినిపించెనని, ఆ గ్రంథమును పూర్తిచేయని కారణమును కవి రమ్యముగ ఉత్ప్రేక్షించెను. కాళిదాసుని కావ్యములను సౌందర్యకమలములని వర్ణించెను. భస్మీభూతుడైన మన్మథుడు అనంగుడై విశ్వమయు డాయెనని చమత్కరించెను. మదనలీలావిలాసములు ముక్కంటి ఆగ్రహముచే తగ్గలేదని ఆనందించెను.

'స్మరణ' ను భార్యావియోగమున రచించెను. ఇరువదియేడు పద్యముల పుస్తకమది. అందు పదునాలుగు మాత్రము ఈ గ్రంథమున చేర్చియున్నాను. మరణమునే మంగళమొనర్చి, జీవితప్రియము కావించి, మృత్యురహస్య మనోహరగృహమున వాతాయనమున కూర్చునియున్న

సహధర్మచారిణిని తలపోసి రచించిన పద్యములు. తిమిరమకుటమును ధరించిన మృత్యుదేవతనుగూర్చి రవీంద్రుడు అనేక పద్యముల రచించెను. జీవితమున మృత్యుమాధుర్యమును అనుభవించిన కవి రవీంద్రుడు.

ఇదియు పాఠకులకు అనుగ్రహపాత్రము కాగలదని ఆసించుచున్నాను.

గురుదేవుని గ్రంథమాలలోని పుస్తకములను అనుకొన్నగడువులో రమ్యముగ ముద్రించి యిచ్చుచున్న జ్యూపిటర్ ప్రెస్సు అధికారులకు వారి నూతన భవన ప్రవేశ సందర్భమున నా హృదయపూర్వక అభివందనముల అందజేయుచున్నాను.

సుదర్శనమహల్
నెల్లూరు
౩౫-౩-౧౯౩౪

బెజవాడ గోపాలరెడ్డి

The Jupiter Press, Ltd., 109-C, Mount Road, Madras-18.

౧

ఆ కాలము

౧

నేను జన్మించియుండిన
కాళిదాసుని కాలమున
అదృష్టమున అయియుందును
దశమరత్నమును నవరత్నమాలయందు.
ఒకశ్లోకమున స్తోత్రముచేసి
రాజునొద్ద నైకొందును కోరి
ఉజ్జయినీ విజనప్రాంతమున
కానన వేష్టిత గృహమును.
రేవాతటమున చంపకతలమున
సభకూడును సంధ్యకాగా
క్రీడాశైలమున నాలో నేను
కంఠము విప్పి పాడుదును.
జీవనతరి తేలిపోవును
మందాక్రాంతా తాళమున
నేను జన్మించియుండిన
కాళిదాసుని కాలమున.

౨

చింతల కొసగెద తిలాంజలి
ఉండెడివి కావు తొందరలు
మృదుపదముల వెడలుదును
మృత్యుజరలు లేనటుల.
ఆరు ఋతువుల చుట్టుచుట్టి
ఒనకూడెడివి సంయోగసుఖములు
ఆరు సర్గలలో వాని వార్తలు
అల్లికయై నిలిచిపోవును కావ్యముల.
విరహదుఃఖము దీర్ఘమగును
తప్తాశ్రునదీసమముగ.
మందగతి జరుగును రచనలు
దీర్ఘ కరుణాగాథలు,
ఆషాఢమాసమేఘముల మాడ్కి
నిండుగ నడచును తీరికగ.
జీవితమున ఉండెడివి కావు
ఏ కొలదిపాటి తొందరలు.

అశోక కుంజము వికసించి అలరును
ప్రియాపదాఘాతమున
వకుళము పుష్పించి ఎగయును
ప్రియాముఖమదిరమున.
ప్రియసఖుల నామములన్ని
ఛందోబద్ధ మొనర్చుచుందును
రేవాకూల కలహంసల
కలధ్వనుల వలె.
ఒక తె పేరు మందాలిక
ఒక తె పేరు చిత్రలిఖ
మంజులిక మంజరిణి
ఝంకరించు నెన్నో
వత్తురు వారందరు కుంజవనమున
చైత్రపూర్ణిమారాత్రమున
అశోకకుంజము వికసించి అలరును
ప్రియాపదాఘాతమున.

౪

కురువకము ధరింతురు శిరమున
నల్లని కురుల జడలలో
లీలాకమలము వహింతురు హస్తమున
ఎందులకో ఎవరి కెరుక
అలకల నలంకరింతురు కుందపుష్పముల
శిరీషముల ధరింతురు కర్ణమూలముల
మొలనూలున జారక ట్టెదరు
నవ నీప మాలను.
ధారాయంత్ర స్నానాంతమున
కాలాగరు ధూపము వేసెదరు కేశముల
లోధ్రపుష్పశుభ్ర రేణువుల
అలమెదరు ముఖముల బాలికలు
కస్తూరీగంధము సాంద్రముగ
అంటియుండును వసనముల.
కురువకము ధరింతురు మాలల
నల్లని కురుల జడలలో.

కుంకుమపత్ర లేఖనము చే
వక్షము పూర్తిగ కప్పబడి
చేలాంచలప్రాంతమున
హంసమిథునము చిత్రింపబడి
విరహమున ఆషాఢమాసమున
ఎదురుచూచుచుందురు ప్రియుని కోరికతో
ఒకటొకటిగ పూజాపుష్పములతో
దినముల గణింతురు కూర్చుండి.
వక్షమునకు ఎత్తి వీణను
పాటల పాడుదురు గద్గద కంఠముతో
చిక్కువడిన ముంగురులు కన్నీటి కన్నులపై
ఓదార్చుటకై పడుచుండును.
సంయోగ యామినుల మ్రోగెడిది పాదముల
వక్రిత నూపుర యుగళము.
కుంకుమపత్ర లేఖనము చే
వక్షము పూర్తిగ కప్పబడును.

౬

ప్రియుని నామము నేర్పించును
మక్కువతో శారికకు
నాట్యమాడించును మయూరమును
కంకణ ఝంకారమున
కపోతమును ఎత్తి వటమునకు
ముద్దుతో ముద్దాడును
సారసమునకు తినిపించును
త్రుంచి పద్మకోరకముల.
ముంగురులు కదలిపోవ జడ ఊపుచు
శౌరసేని భాషలో పలుకును
చెప్పును సఖీభుజములపై ఊని
'హలా పియ సహి'
నీరువోయును ఆలవాలముల
తరుణ సహకారముల
ప్రియుని నామము నేర్పించును
మక్కువతో శారికకు.

ఒ

నవరత్నముల సభలో
ఉందును ఒక అంచున
దూరమునుండే నమస్కరింతును
దిజ్నాగాచార్యుల.
ఆసించుచున్నాను పేరుగడింతునని
తగిన పెద్దరికమును.
విశ్వాసేనుడు లేక దేవదత్తుడు
లేకున్న వసుభూతి రీతి.
స్రగ్ధరలో లేక మాలిన్తీ వృత్తములో
బింబాధర స్తుతిగీతములతో
రచించుదును రెండో మూడో
చిన్న పెద్ద కావ్యముల
గృహమునకు వెడలుదు అతిత్వరితముగ
శ్లోకరచనల పూర్తిచేసి
నవరత్నముల సభలో
ఉందును ఒక అంచున.

నేను జన్మించియుండిన
కాళిదాసుని కాలమున
బందినై యుందును ఏదో యొక
మాలవ లలనా జాలములో.
ఎప్పుడో వసంతమహోత్సవములలో
వేణు వీణల కలరవములలో
మంజరిత కుంజవనపు
నిభృతాంతరాళమున
ఏదో ఫాల్గున శుక్లరాత్రులలో
యౌవన నవీన మత్తతలలో
ఎవరివో చకితకటాక్షములను
పొందియుందును రాజచిత్రశాలయందు.
ఏదోనెపమున ఆమె చేలాంచలము
చిక్కువడును సహకారశాఖల
నేను జన్మించియుండిన
కాళిదాసుని కాలమున.

౯

అయ్యో ఎన్నడు గడచిపోయెను
కాళిదాసుని కాలము.
పండితులు వివాదము సల్పుదురు
మాస వత్సరముల గూరిచి
హరించిపోయినవి ఆ సకాబ్దములు
ఇతివృత్తములు స్తబ్ధమాయెను.
పోయిన ఆపదలే పోయెను
మిథ్యాకోలాహలములు.
అయ్యో పోయిరి వాని తోడి
ఆ దినముల ఆ పౌరాంగనలు.
నిపుణిక చతురిక
మాళవికల బృందము
ఏ స్వర్గమునకు తీసుక వెళ్లిరి
వరమాల్యముల పల్లెరమును
అయ్యో ఎన్నడు గడచిపోయెను
కాళిదాసుని కాలము.

ఎవరిని కలియలేదో
ఆ సకల వరాంగనలు
విచ్చేదదుఃఖమున నన్ను
అన్యమనస్కుడను చేసిరి.
అయినను మనమున ప్రబోధమైయున్నది
అటులనే వకుళములు పుష్పించును వృక్షముల
అవి పొందకపోయినను
నారీముఖ శీధు శీకరముల.
ఫాల్గునమాసమున అశోకచ్ఛాయలో
అలసప్రాణమున శిథిలకాయమున
దక్షిణమునుండి మారుతములు
అటులనే హాయిని కూర్చును.
అనేకదిశల పొందుచున్నాము
అనేక సాంత్వనముల
ఎచ్చటను లేకున్నను
ఆ సకల వరాంగనలు.

ఇప్పుడు ఎవరు వర్తమానమున
ఉన్నారో మర్త్యలోకమున
బాగుగనే తోచును వారి ఆకారములు
కాళిదాసుని నయనముల.
నిజమే, వేసెదరు మేజోళ్లు చెప్పులు
నిజమే నడిచెదరు నిక్కుగ
నిజమే పలికెదరు మాటలు వార్తలు
అన్యదేశవైఖరిలో
అయినను చూడుము ఆ కటాక్షము
నయనకోణముల స్ఫురింపజేయును
ఎటుల ఏ రీతి మెరసెనో
కాళిదాసుని కాలమున,
చావను, బాబూ, నిపుణికా
చతురికల శోకమున
వారందరు మారుపేరులతో
ఉన్నారు మర్త్యలోకమున.

౧౨

కాని ఈ ఆనందమున
గర్వమున తిరిగెద గంతులిడుచు
కాళిదాసు పేరుననే యున్నాడు
నేను జీవించియున్నాను.
అతని కాలపు స్వాదగంధములు
నేను పొందుదు కొద్దో గొప్పో
నా కాలపు ఒక కణమునైనా
పొందలేడు మహాకవి.
జడల ఊపుచు వెడలువారు
ఈ ఆధునిక వినోదినులు
మహాకవి కల్పనలో
లేవు వారి చిత్తరువులు.
ప్రియా, నీ తారుణ్య నయనముల
ప్రసాదముల కాంక్షించుచు
కాళిదాసుని ఓడించి
గర్వమున తిరిగెద గంతులిడుచు.

ఋణిక :
౧౯౯౯

అనువాదము :
౫-౯-౫౩
నా జన్మదినము
Fugitive---IX

౨

మానసలోకము

మానస కైలాసశృంగమున నిర్జనభువనమున,
ఉంటివి నీవు మహేశ్వర మందిర ప్రాంగణమున
ఆతని ఆస్థానకవివై, కవి కాళిదాసూ—
నీలకంఠద్యుతి మాడ్కి, స్నిగ్ధ నీలకాంతితో
స్థిరమగు ఆషాఢఘనమేఘములు వెలసెను,
జ్యోతిర్మయ సప్తర్షి తపోలోకతలమున.

నేడును మానసధామమున వసించుచున్నావు.
శాశ్వతముగ ఉండెదవు అచ్చటనే ఓ కవిచంద్రమా,
శంకరచరిత్రగానమున నింపుచు భువనమును.

మధ్య, ఉజ్జయినీరాజని కేతనము,
నృపతి విక్రమాదిత్యుడు, నవరత్నసభయు
ఎచ్చటనుండి కాన్పించెను స్వప్నక్షణప్రభ రీతి.
ఆ స్వప్నము విచ్చిపోయెను ఆ విపులదృశ్యము—
ఉండిపోయితివి మానసలోకమున నీవు చిరకవివై.

చైతాలి:
జూలై ౧౮౯౬ }

అనువాదము :
౨౧-౧౦-౫౩

కావ్యకమలము

అయిన నీకు లేవా నీ సుఖదుఃఖములు
ఆశానైరాశ్యముల ద్వంద్వములు, మానవలెనే
ఓ అమరకవీ! లేవా ఏమి అనుక్షణము
రాజసభాకుతంత్రములు, గుప్తాఘాతములు.
ఎన్నడును సహించియుండలేదా అవమానభారముల,
అనాదరముల అవిశ్వాసముల అన్యాయభావముల
క్రూరకఠోరాభావముల—నిదుర లేని రాత్రులు
ఎన్నడును గడపలేదా వక్షమున శూలముల పరచి.
అయినను ఆ అన్నింటిపైనను, నిర్మల నిర్లిప్తతతో
వికసించెను కావ్యములు, సౌందర్యకమలములు
ఆనంద సూర్యకాంతిలో. వాని ఏ స్థానమునను
దుఃఖ దైన్య దుర్దినముల ఎట్టి చిహ్నములును లేవు.
జీవనమథన విషము నీవే చేసి పానము
పుట్టి పొంగిన అమృతము చేసిపోయితివి దానము.

అనువాదము :
౨౧-౧౦-౫౩

జూలై ౧౯౬౬

౪

స్వప్నము

దూరమున బహుదూరమున
స్వప్నలోకమున ఉజ్జయినీపురమున
ఎన్నడో వెతకుటకు వెడలితిని
శిప్రానదీతీరమున
నా పూర్వజన్మ ప్రథమ ప్రేయసిని.
ముఖమున ఆమెకు లోధ్ర రేణువులు
లీలాపద్మము హస్తమున
కర్ణమూలమున కుందకళిక
కురువకము శిరమున
నీవీ బంధమున కట్టబడి
దేహమునై రక్తాంబరము
చరణముల నూపురములు
ప్రోగును సగము సగముగ.
వసంతదినమున
క్రుమ్మరుచుంటిని బహుదూరమున
ప్రోవను గుర్తించుకొనుచు.

పుట ౧౫

మహాకాలుని మందిరమున
గంభీర మంద్రస్వరముల
సంధ్యాపూజలు కావింపబడుచు.
జనశూన్య పణ్యవీథిక
ఊర్ధ్వమున కాన్పించుచు.
అంధకార హర్మ్యోపరిభాగముల
సంధ్యారశ్మిరేఖలు.
ప్రియాభవనము
వక్రసంకీర్ణపథమున
దుర్గమము నిర్జనము.
ద్వారమున చిత్రింపబడి
శంఖ చక్రములు.
ఇరు కెలంకుల
రెండు నీప తరుపోతములు
పుత్రస్నేహముల చల్లుచు.
తోరణశ్వేత స్తంభములపై
సింహగంభీరమూర్తులు
సగర్వముగ అమరియుండెను.
ప్రేయసీ కపోతములు
గృహమునకు మరలివచ్చె

మయూరములు స్వర్ణదండముల
నిద్రానిమగ్నములు.
ఇంతలో హ స్తమున
దీపశిఖను వహించి
నెమ్మది నెమ్మదిగ దిగివచ్చెను
నా మాళవిక.
కాన్పించెను ద్వారప్రాంతమున
చల్లని సోపానములపై
శుక్రతారను కైనిడిన
సంధ్యాలక్ష్మి మాడ్క.
అంగ కుంకుమ గంధము
కేశధూప సువాసన
నా సర్వాంగములపై
ఉద్విగ్ననిశ్వాసముల పరచెను.
అర్ధచ్యుత వసనాంతరమున
మెరసెను చందనపత్రలేఖలు
వామ పయోధరమున.
నిలిచెను ప్రతిమరీతి
నగర కోలాహల విరతి నొందిన
నిస్తబ్ధ సంధ్యయందు.

* * * *

నను గాంచి ప్రేయసి
మెల్లమెల్లగ దీపమును
ఉంచి ద్వారమున, సమ్ముఖమున నిలిచెను—
నా హస్తమున హస్తముంచి
సకరుణ నేత్రములతో
'సఖా, బాగుగనే యున్నావా'
అని నీరవముగ అడిగినట్లుండెను.
ఆమె ముఖమును కాంచుచు
మాట చెప్ప యత్నించితిని,
మాటలు రాలేదు.
భాషనే మరచిపోయితిని.
ఇద్దరి పేర్లను ఇద్దరము
ఎంత జపించితిమో లెక్కలేదు.
ఒకరినొకరు చూచుకొనుచు
ఇద్దరము ఎన్నెన్ని తలపోసితిమో,
మెల్లగ కారెను కన్నీటిచుక్కలు
అనిమేష నయనముల.
ద్వారతరుతలమున
ఇద్దరము ఎన్నో తలపోసితిమి.
తెలియదు ఎప్పుడో ఏదో నెపమున

సుకోమలహస్తము వచ్చిదాగెను
నా దక్షిణ కరమున
కులాయ కుతూహల సంధ్యావిహంగము రీతి.
ఆమె ముఖము నా వక్షముపై
నతవృంతపద్మము మూడ్క
మెల్లగ వంగి విశ్రమించెను.
వ్యాకుల విషణ్ణత
నిశ్వాసనిశ్వాసముల
నిశ్శబ్దముగ కలిసిపోయెను.
రజనీ తిమిరములు
ఊజ్జయినిని ఏకాకారమొనర్చి
లుప్తమొనర్చివై చెను.
ద్వారపార్శ్వమునన్న దీపమును
ఎప్పుడు ఆర్పినవో తుంటరి తెమ్మెరలు.
శిప్రానదీతీరమున
హారతి ఘంటలు నిలిచిపోయెను
మహాకాలుని మందిరమున.

కల్పన :
మే ౧౯౬౭

అనువాదము :
౨౧-౯-౫౩

పుట ౧౯

※

ఋతుసంహారము

కవీంద్ర కాళిదాసూ, కల్పకుంజవనమున
ఏకాంతముగ కూర్చునియున్నావు ప్రేయసీ సహితముగ
యీవన యువరాజ్య సింహాసనముపై.
మరకతపాదపీఠమును మోయుటకై
కలదు సమస్త ధరణి. నీలాకాశము
స్వర్ణరాజచ్ఛత్రమును ఊర్ధ్వమున పట్టియున్నది—
కేవలము మీపైననే. ఆరుగురు సేవాదాసులు
ఆరు ఋతువులు ఏతెంచి చుట్టిచుట్టి నృత్యమొనర్తురు.
నవనవపాత్రముల నింపి, అవి యొసగును క్రుమ్మరించి
నవనవవర్ణశోభితములగు మదిరాధారల
మీ తృషితయీవనమున. త్రిభువనములు
ఒకే ఒక అంతఃపురము, ఒకే శోభన భవనము.
లేవు దుఃఖములు, లేవు దైన్యములు, లేరు జనులు ప్రాణులు
నీవుమాత్రము ఉన్నావు రాజా, ఉన్నదికూడ నీ రాణి.

అనువాదము :
౨౧-౯-౪౩
12 'Poems'

చెతాలి :
ఏప్రిల్ ౧౯౪౪

P. Gopala Rao.
Bse Bed.,
ZP Hsehool.
Ponnekallu

కుమార సంభవగానము

ఎన్నడు వినిపించితివో, కవీ, దేవదంపతులకు
కుమారసంభవగానమును, చుట్టి నాలుగు వైపుల
నిలిచిరి ప్రమథగణములు. హిమాద్రివక్షమున
మంథరశాంతసంధ్యామేఘములు బారులుతీర్చెను.
విద్యుల్లీలలు స్థగితమాయెను. గర్జన విరతినొందెను.
కుమారశిఖి పించమును కుంచించి
స్థిరమై నిలిచెను పార్వతీ పార్శ్వమున
ఉన్నతగ్రీవమును వక్రమొనర్చి. కొన్నిపట్టుల చిరునవ్వున
కంపించెను దేవి ఓష్ఠము ; కొన్నియెడల నిట్టూర్పులు
పర్వెను అలక్ష్యముగ ; మరికొన్ని వేళల కన్నీటిపొంగు
కాన్పించెను చక్షుఃప్రాంతమున—ఎన్నడు కడపట
వ్యాకుల వ్రీడ నయననిమేషమున
వెలసెనో నీరవముగ, కవీ, దేవివైపు కాంచి
హఠాత్తుగ నీవు నిలిచిపోయితివి అసమాప్తగానమున.

చైతాలి :
ఆగస్టు ౧౯౬౬

అనువాదము :
౨౧-౯-౫౩

౭

యక్ష ప్రవాసము

నిమిషమున మటుమాయమాయెను ఆ మహాప్రతాపము
పైనుండి ఒకనాడు కుబేరుని శాపము
ప్రవేశించెను ఆ సుఖరాజ్యమున విచ్ఛేదశిఖను
చేతగొని. సంయోగ మృగతృష్ణికలు
విశ్వగ్రాసములగు యీవన మత్తాహంభావములు
మాయాదురాకాంక్షలు ముహూర్తమున కరగిపోయెను
ఖరరౌద్రకరములలో. సహచరులయి ఆరు ఋతువులు
చామర ఛత్రముల పార్వైచి, సభాభంగమొనర్చి
హఠాత్తుగ దింపివేసిరి రంగయవనికను—
తటాలున వివర్ణమాయెను చిత్రలిఖితమగు
సుందరభువనము ఆషాఢాశ్రుప్లావనమున.
కాన్పించెను నల్దిక్కుల పర్వతములు కాననములు
నగరములు పల్లిసీమలు. విశ్వసభామధ్యమున
నీదు విరహవిపంచిక మాత్రము ప్రమోగెను సకరుణముగ.

చైతాలి :
ఏప్రిల్ ౧౯౨౫

అనువాదము :
౨౧-౧౦-౨౩
12 'Poems'

మదన భస్మపూర్వము

౧

ఒకనాడు అంగము దాల్చి
తిరుగుచుంటివి నూతన భువనమున
అయ్యో, అయ్యో, అనంగదేవతా
కుసుమ రథమున మకర కేతువు
ఎగిరెడిది మధుపవనమున.
పథిక వధువులు చరణప్రణతలు.
విసరెడివారు పథమున అంచలమునుండి
అశోక చంపక కరవీరముల
తరుణ రమణులందరు కలిసి.
వకుళ వనమున పవన మయ్యెడిది
సురాసమముగ సురభితము
ప్రాణమయ్యెడిది అరుణ వర్ణితము.

౭౪

౨

సంధ్యకాగా కుమారీబృందము
నీ విజనమందిరమున
వెలిగింతురు ప్రదీపముల యత్నమున.
శూన్యముకాగా నీ తూణీరము
విసరగ పుష్పముకుళముల,
వారు నిర్మింతురు సాయకముల గోప్యముగ.
యువకకవి ముగ్ధప్రతిమయై
కూర్చుండి నీ సోపానముల
ప్రయోగించును వీణను, రచించును రాగిణుల.
హరిణముతో హరిణి ఏతెంచి
చూచెడిది దీననయనముల
వ్యాఘ్రముతో వచ్చెడిది వ్యాఘ్రియు.

నవ్వుచు ఎత్తినపుడు ధనువును
ప్రణయ భీత పోడశి
చరణముల పట్టి ప్రార్థించును.
పంచశరముల రహస్యముగ సంధించి
కౌతూహలోల్లాసమున
పరీక్షాచలమున ఆడుదురు యువతులు.
శ్యామల తృణశయన తలమున
వెదచల్లి మధుమాధుర్యముల
జోకొట్టుదువు నీవు గభీరవిరామమున.
మేలొకల్పగ నిద్రనుండి లజ్జితవధువులు
ఎన్నో చాతుర్యముల ప్రదర్శింపుదురు
నూపురధ్వయమును ప్రోగింతురు ఆశతో.

౭౮

౮

కానన పథమున వెడలినపుడు
కలశముతో నాగరిక
కుసుమశరముల కొట్టుదువు మానముగ.
యమునాకూలమున మనోవిస్మరణచే
తేల్చి కలశమును
చూచుచుండెడిది ఆకులనయనముల.
తేల్చుకొనుచు కుసుమతరణిని
సమ్ముఖమున వచ్చి నవ్వెదవు—
లజ్జచే యువతి మేల్కాంచును.
శాసించుటకై భ్రూయుగ్మము వక్రించి
దిగి జలరాశిలో
ఎగజల్లును నీళ్లను అలకతో నవ్వులతో.

అదే రీతి ఉదయించును సోముడు
మత్తిల్లును మధుయామిని.
మాధవీలత సంతసిల్లును ముకుళముల.
వకుళమూలమున అల్లుకొనును కేశముల
ఒంటరిగ కూర్చుండి కామిని
మలయానిల శిథిల దుకూలములతో.
విజన నదీపులినముల నేడును
పిలుచుచున్నది చక్రవాకము చక్రవాకిని,
మధ్య పాడుచున్నది విరహవాహిని.
గుప్తవ్యథా కాతర తరుణి
మాటి మాటికి పిలిచి సఖిని
వీడ్చుచు చెప్పును కరుణగాథల.

౬

రమ్మ నేడు అంగముదాల్చి
వెంటనిడుకొని సఖిని
వనమాలతో అలంకరించి అలకముల
రమ్మ రహస్యముగ మృదుచరణముల
శోభనగృహద్వారముల
స్థిమితశిఖాప్రదీపాలోకమున,
రమ్మ హితాత్తుగ, తటిత్సమముగ
నవ్వుచు చతురముగ మధురముగ.
చకిత మొనర్పము వధువుల హర్షమున.
నవీన మొనర్పము మానవగృహముల
వివశ మొనర్పము ధరణిని
దేవతాపద సరస స్పర్శచే.

కల్పన :
మే ౧౯౭౭

అనువాదము :
౭-౧౦-౫౩

౯

మదనభస్మానంతరము

పంచశరుని దగ్ధమొనర్చి ఏమిచేసితివి సన్యాసీ
విశ్వమయము కావించితి వతనిని వెదజల్లి.
వ్యాకులతర వేదన అతనిది
పవనముల ఎగయును నిశ్వసించి
అతని అశ్రువులు కారిపడుచున్నవి ఆకసమున
నిండిపోవుచున్నవి నిఖిలలోకములు
రతివిలాప సంగీతముల.
సకలదిక్కులు నేడుచుచున్నవి.
ఫాల్గునమాసమున ముహూర్తమున
తెలియదు ఎవరి యింగితముననో
చలించుచు లేచి మూర్ఛిలుచున్నది ధరణి.

నేడు అందుననే తెలియకున్నది
ఎవరిజంత్రము ప్రమోగెనో
హృదయవీణాజంత్రము మహాపులకమున.
కూర్చుండి తలపోయు తరుణికి
ఎట్టి ఉపదేశముల నొసగుచున్నారో
అందరుచేరి దేవలోకమున భూలోకమున.

కాళిదాసు : ౯

ఏ మాటలు గలగల ఎగయుచున్నవి
వకుళతరుపల్లవముల
భ్రమరములు ఏ భాషను ఝంకరించుచు వెడలెనో
ఊర్ధ్వముఖముతో సూర్యముఖీ పుష్పము
స్మరించుచున్నది ఏ వల్లభునో
ఏ పిపాసలతో ప్రవహించుచున్నదో నిర్ఝరిణి.

ఎవరి వసనము జ్యోత్స్నాలోకమున
లుంఠితమై కాన్పించును.
ఎవరి నయనములు నీరవ నీల గగనమున.
ఎవరి వదనము కాన్పించును
కిరణములచే అవగుంఠితమై.
ఎవరి చరణములు కోమలతృణశయనమున.
ఎవరి స్పర్శ పుష్పసువాసనతో
దేహమనముల ఉల్లసించి
హృదయమున అల్లుకొనును లతవలె వ్యాపించి—
పంచశరుని దగ్ధమొనర్చి ఏమిచేసితివి, సన్యాసీ,
విశ్వమయము కావించితి వతనిని వెదజల్లి.

కల్పన :
మే ౧౯౬౭

అనువాదము :
౯-౧౦-౫౩

౧౦

మేఘదూత

కవివరా, ఎన్నడు ఏ విస్మృత వర్షమున
ఏ పుణ్య ఆషాఢ ప్రథమ దివసమున
ప్రాసితివి మేఘదూతను! మేఘమంద్రశ్లోకములు
విశ్వావిరహులకుగల సకలశోకముల
దాచినవి, వాని క్రొత్త చీకట్ల దొంతరలను
సఘన సంగీతములమధ్య పుంజీభూత మొనర్చి.
ఆ దినము, ఆ ఉజ్జయినీ ప్రాసాదశిఖరముల
ఎందులకో తెలియదు, మేఘతోరణములు,
విద్యుదుత్సవములు,
ఉద్దామ పవనగీతములు, గురుగురు రవములు!
ఆ జలద సంఘర్షముల గంభీరనిర్ఘోషములు
లేపి లేవనెత్తెను సహస్ర వర్షముల
అంతర్గూఢ బాష్పాకుల విచ్ఛేదక్రందనముల
ఒకదినము. ఛిన్న మొనర్చి కాలబంధనముల
ఆ దినము రాలి పడిపోయెను శాశ్వతముగ
చిర దివసముల ఆబద్ధ అశ్రురసములచే
ఆర్ద్ర మొనర్చి నీ ఉదార శ్లోక పాదముల.

ఆ దినము ధరణిలోగల సకల ప్రవాసులు
బద్ధ హస్తులై, మేఘముపైపు శూన్యమున
శిరములెత్తి
పాడిరి సమస్వరముల విరహగాథల
మరలి ప్రియగృహములకు ; బంధన విహీనములగు
నవమేఘ పక్షములపై ఆసీనులై
అనుప కోరుచుండిరి అశ్రుబాష్పభరములగు
ప్రేమవార్తల.—దూరవాతాయనము ప్రక్క—
ముక్తకేశములతో, మ్లానవేషములతో. సజల
నయనములతో
భూతలశయనులై విరహిణి పరుండియుండిన స్థానమునకు.

వారందరి గానముల నీ సంగీతమున
పంపితివా ఏమి, కవీ, రాత్రి దివసములు
దేశ దేశాంతరములకు, విరహిణీప్రియులను వెదకుటకు ?
శ్రావణ జాహ్నవి ప్రవహించుచు వెడలు విధమున
లాగి చేర్చుకొని దిశదిశాంతర వారిధారల
మహాసముద్రములో దిగ్దాహారియగుటకు !
పాషాణశృంఖల బంధియైన హిమాచలము
ఆషాఢమున, అనంతశూన్యమున స్వతంత్రములై

గగన విహారములగు మేఘముల కాంచి
కాతరమున నిశ్వసించి సహస్రకందరములనుండి
బాష్పశకలముల పంపును గగనము వైపులకు.
పరువెత్తును అవి వెడలి పిచ్చికోర్కెలరీతి.
శిఖరములకు లేచి అన్నియు కలిసి, కడకు ఏకాకారమై
సమస్త గగనతలముపై పూనును అధికారము.

ఆ దినము, పిదప, ఎన్నోవందలసారులు వెడలెను
దట్టమగు తొలకరుల తొలి దివసము.
ప్రతివత్సరము ఇచ్చి వెడలెను నూతన జీవము
నీ కావ్యములపై వర్షిత మొనర్చి నవవృష్టిధారల,
విస్తారిత మొనర్చి నవఘనస్నిగ్ధచ్ఛాయల,
వ్యాపిత మొనర్చి జలదమంద్రముల నవనవ ప్రతిధ్వనుల,
పొంగించి నీ ఛంద స్రోతోవేగమును వర్షాతరంగిణీ
విధముగ.

ఎంతోకాలముగ ఎందరు విరహిజనులు
ప్రియారహిత గృహములే
వృష్టిక్లాంత, బహుదీర్ఘ, లుప్త తారాశశి
ఆషాఢ సంధ్యలందు, క్షీణదీపాలోకమున కూర్చుండి

ఆ ఛందమును మందమందముగా ఒనర్చి ఉచ్చారణ
నిమగ్నము కావించిరి నిజ విజనవేదనను.
ఆ అందరి కంఠస్వరములు నా కర్ణముల తగులును
సముద్రతరంగ కలధ్వని సమముగ
నీ కావ్యముల నుండి.
భారతవర్షపు పూర్వప్రాంతమున
నేడు నేను ఉపవిష్టుడను. శ్యామల వంగ దేశమున
జయదేవకవి, మరియొక వర్షాదినమున
దిగంత తమాల విపిన శ్యామచ్ఛాయల
కాంచెను పూర్ణమేఘు మేదురాంబరమున.

నేడు అంధకారదివము, వర్షము జరజర పడుచున్నది.
అతి ప్రబలములు పవనములు, వాని దాడిచే
ఉద్వత బాహువుల అరణ్యము హాహాకారముల
చేయుచున్నది.
మెరుపు తొంగిచూచుచున్నది, విదల్చి మబ్బులబరువును
వాడి వంకరనవ్వుల శూన్యమున వెదజిమ్ముచు.
అంధకార అవరుద్ధ గృహమున ఒంటరిగ కూర్చుండి
చదువుచున్నాను మేఘదూతను. ఇల్లువిడిన డెందము
అడ్డులేని నడకతో మబ్బు వీపున కూర్చుండి

దేశ దేశాంతరములకు ఎగురుచున్నది. ఎచ్చటకలదో
సానుయుత ఆమ్రకూటము! ఎచ్చట పారుచున్నదో
విమల విశీర్ణ రేవ వింధ్యాపదమూలమున
శిలా వ్యథిత గమనముతో! వేత్రవతీ తీరమున
పండిన నేరేడుపండ్ల నలుపు తోటల నీడలందు
ఎచ్చట దశార్ణ గ్రామము దాగియున్నదో
పూచిన మొగలి కంచెలచే చుట్టబడి.
రచ్చ చెట్లకొమ్మల ఎచ్చట ఊరిపిట్టలు
వానలలో కట్టుచున్నవో గూడుల తియ్యని రొదలతో
తిరుగుచు గుబురు కొమ్మల.

ఎరుక లేదు ఏ నదీ తీరమునలో
మల్లికావన విహారిణులగు వనాంగనలు
క్రుమ్మరు చుందురో,
తప్తకపోలముల తాపమున క్లాంత కర్ణోత్పలములు
మేఘచ్ఛాయలకొరకై వికలములగుచున్నవో,
ఎవరు భ్రూవిలాసముల నేర్వలేదో, అట్టి ఆరమణులు
జనపదవధువులు, గగనమున అవలోకించి
ఘనాఘనముల, ఊర్ధ్వనేత్రములతో కాంచుదురు
మేఘముల వైపు

మబ్బుల నీలినీడలు పడుచున్నవి నల్లని నయనముల.
ఏ మేఘశ్యామశైలముల ముగ్ధసిద్ధాంగనలు
స్నిగ్ధ నవఘనములచూచి ఉద్విగ్నహృదయలైరో
శిలాతలముల ; హఠాత్తుగ మహోరుంయు రేగ
చకితలై, భయమున కంపితలై
గబగబ సవరించుకొనుచు వసనముల,
మరలుచున్నారో గుహాశ్రయముల వెతకుచు
"అమ్మో, గిరిశృంగములు ఎగురుచున్నవి" అని
అనుచుందురో,
ఎచ్చట అవంతీపురము ; నిర్వింధ్యాతటిని ;
ఎచ్చట శిప్రానదీ నీరముల చూచుకొనునో ఉజ్జయిని
స్వమహిమాచ్ఛాయలను.

అచ్చట రెండు ఋూములరేయి.
ప్రణయ చాంచల్యముల మరచినవి భవన
మయూరములు,
నిద్రించుచున్నవి పావురములు ; కేవలము
యీవనవికారమున
రమణులు బయల్వెడలిరి ప్రేమ అభిసారముల,
సూచీభేద్య అంధకారమున, రాజపథమున

తొలి తొలి కన్పట్లు మెరుపు వెలుగులలో.
ఎచ్చట విరాజిల్లుచున్నది బ్రహ్మావర్తమున కురుక్షేత్రము.
ఎచ్చట కనఖల, ఎచ్చో ఆ జహ్నుకన్య
యౌవన చంచల,
గౌరీభ్రుకుటిభంగిమముల నురుగు నవ్వుల నెపమున
పరిహసించుచు, ఆటలాడుకొనుచున్నదో
చంద్రకరోజ్వల ధూర్జటి జటలతోడ?

ఈ విధముగ మేఘరూపమున తిరిగి దేశ దేశముల
హృదయము తేలిపోవును, కడకు బ్రాలుటకు
కామనల మోక్షధామమగు అలకాపురమున,
సౌందర్యపు ఆదిసృష్టియై విరహిణి ప్రియతమ
ఒప్పారుచున్న చోట. అచ్చటికి ఎవరు
గైకొని పోగలరు నీవు తప్ప, అడ్డంకుల కాలతన్ని
లక్ష్మీవిలాసపురికి—అమర భువనమునకు.
అనంత వసంతమున ఎచ్చట నిత్యము పుష్పవనముల
నిత్యజ్యోత్స్నలహరులలో, ఇంద్రనీల
శైల మూలముల
సువర్ణ సరోజఫుల్ల సరోవర కూలముల
మణిహర్మ్యములలో అసీమ సంపదలలో విరాజిల్లు

విరహవేదనాలలనలు విలపించుచున్నారు ఒంటరిగా!
ముక్తవాతాయనముల వారు కాన్పించెదరు
శయ్యాప్రాంతముల లీనతనులై, పూర్వగగన
మూలమున
అస్తప్రాయముగనున్న క్షీణ శశికళల వలె.
కవీ, నీ మంత్రమున నేడు ముక్తమైపోవును
అవరుద్ధమైయున్న హృదయ బంధన వ్యథలు.
చేరగలిగితిని విరహస్వర్గలోకమును, ఎచ్చట
చిరనిశల గడపుచున్నదో విరహిణీ ప్రేయసి
అనంత సౌందర్యముల మధ్య ఒంటరిగ మేల్కొని.

మరల పోగొట్టుకొంటిని - లేచి చూచుచున్నాను
నాల్గు వైపుల
వర్షము అవిశ్రాముగ పడుచున్నది, చీకట్లు
చిక్కబరచుచు
వచ్చుచున్నది ఒంటరి రేయి ; ఆకుబయలు కొనలో
తెరపి లేని తలపులతో గాడ్పులు వీచ్చుచు
చనుచున్నవి.
అర్ధరాత్రివేళ అనిద్రానయనములతో తలపోయు
చున్నాను

ఎవరొసగిరి ఇట్టి శాపముల, ఈ వ్యవధానమేల?
రుద్ధమనోరథములు ఏల ఊర్ధ్వమును కాంచి
క్రందించు చున్నవి.
తమతమ ప్రేమములు ఏల ఒక మార్గమును
పొందజాలకున్నవి!
సశరీరముగ ఏ నరుడు వెడలెను ఆ ధామమునకు
మానససరోవరతీరమునకు, విరహశయనమునకు,
రవిహీన మణిదీప్త ప్రదోషముల దేశమునకు
ధరణిలోని నది గిరి సకలముల అంతమునకు!

మానసి:
మే ౧౯౯౦

అనువాదము :
౧౪-౯-౪౪

"స్మరణ"

(౧౯౦౭)

శ్రీ రవీంద్రుడు డిసంబరు ౧౮౮౩ లో శ్రీ మృణాళినీ దేవిని పరిణయమాడెను.

౨౩-౧౧-౧౯౦౭ న ఆమె మరణించెను.

అప్పుడు 'స్మరణ' లోని ౨౭ పద్యములను రచించెను.

ఇందు ౧౪ పద్యములు మాత్రమే చేర్చబడెను.

42

౧౧

అయ్యో, ఆమె బ్రతికియుండినపుడు
సారెసారెకు నొసగిన
వానికై, ఇప్పుడు బ్రతిదాన మొసగుటకు
ఇక, అట్టి సమయము లేదు.
ఆమె రజని బ్రభాతమాయెను
బ్రభూ, నేడు నీవు ఆమెను గైకొంటివి.
నీ చరణముల బ్రేమాల సమర్పించి యొసగితిని
కృతజ్ఞోపహారముగ.
ఆమెవద్ద ఎన్ని దోషముల చేసితినో,
ఎన్ని తప్పిదములు సంభవిల్లెనో,
నీకడ వానికై క్షమాపణ నడిగెదను
చరణతలమున జేరాడి.
ఆమెకు దేని నొసగజాలకపోతినో
ఆమెకు దేని నొసగగోరుదునో
నీ పూజాపల్లెరమున నుంచితిని
నేడు ఆ బ్రేమహారమును.

అనువాదము :
౧౪-౧౧-౧౯౪౪

౧౨

ప్రేమ వచ్చెను, వెడలిపోయెను ద్వారముల తెరచి
ఇక నెన్నడును రాదు.
ఇంకొక అతిథి రాక మాత్రము మిగిలియున్నది
ఆమెతోడనే కడపటి పరిచయము.
ఆమె వచ్చి దీపమును ఆర్పివేయును ఒకనాడు
నన్ను ఎత్తి తీసికొనును రథమున.
వెంటకొనిపోవును నన్ను గృహమునుండి ఏదో గృహాహీన
గ్రహతారకల పథమున.
అంతవరకు నేను, ఒంటరిగకూర్చుండి, ద్వారము
తెరచి ఉంచెదను
కార్యముల పూర్తిచేసివై చెదను.
ఇంకొక అతిథివచ్చు దినము ఏ తెంచునాడు
బాధాలేశముకూడ ఆమె పొందరాదు.
పూజాయత్తములన్నియు పూర్తియగును ఒకనాడు
సంసిద్ధుడనై యుండెదను.
నీరవముగ రెండుచేతుల చాపి ఆ గృహాహీన
అతిథిని వరించి గైకొనెదను.

కాళిదాసు : ౧౭

ఎవరు నేడు వదలి వెడలెనో తలుపుల తెరచి
ఆమె పిలిచి చెప్పిపోయెను
'కన్నీటిని తుడుచుకొనుము, ఇంకొక అతిథి రాక
ఇంకను మిగిలియున్నది.'
ఆమె ఇంకను చెప్పెను 'ఒకదినము అల్లిక పూర్తిచేయుము
బ్రతుకు ముళ్లను తప్పించి
క్రొత్తయింటికి మోసితెమ్ము, ఓ గృహహీనుడా
పూచిన మల్లెతీగను.'

అనువాదము :

౧౫-౧-౧౯౪౪

13

అప్పుడు నడిరేయి ; ఇంటినుండి వెడలితివి
ఆ మార్గమున, ఆ ఎరుక లేని త్రోవన
ఎన్నడును నీవు చనియుండ లేదు.
ఏగు సమయమున ఎట్టి మాటయు చెప్పకపోయితివి
ఎవరి యాత్రానుమతిని పొందవైతివి.
సుప్తిమగ్నమగు విశ్వమున ఒంటరిగ బయల్వెడలితివి
అంధకారమున వెతకితిని, నిన్ను కాంచజాలకపోయితిని.
నీ మంగళమూర్తి ఆ చిరపరిచిత
అగణ్యాకారలమధ్య ఎచ్చట అంతర్హితము!

తిరుగు లేని నిర్గమనమేనైన రిక్తహస్తములతో పోయితివా
ఈ ఇంటనుండి కొంచెమైన వెంట కొనిపోలేదా?
ఇరువది వత్సరముల నీ సుఖదుఃఖముల భారమును
త్రోసిపుచ్చి నా ఒడిలో ఉంచిపోయితివా?
ఎన్నో నాళ్లుగ అనుదినప్రేమలతో
ఏ గృహమును నీ సుమంగళహస్తముల నిర్మించితివో
స్నేహసంచయముల దేనిని పరిపూర్ణమొనర్చితివో
నేడు దానినుండి కొంచెమైన గైకొనకనే చనితివా?

కాళిదాసు : ౧౩

ఈ ప్రపంచమున, అయ్యో, నీవు లేని
ఎన్నో సుదినదుర్దినములు ఇంకను రానున్నవోగదా!
అప్పుడు ఈ శూన్యగృహమున చిరాభ్యాసాకర్షణమున
నిన్ను వెతకుచు వచ్చి ఎవరివైపు పరికింపగలను?
నేడు ఒక ప్రశ్నమాత్రమే నా మనమున జాగృతము
కళ్యాణీ, వెడలిపోయిన, నాముండే వెడలిపోయినచో
నాకొరకై ఎచ్చటను నీ మోహన కరయుగళముచే
చిరసంధ్యార్థము శయ్యను పరచి ఉంచలేదా?

అనువాదము :
తిరుమల రామచంద్ర

౧౪

నీతో కలయిక నేడు పూర్ణమాయెను.
ఈ విరహవేదనా నిబిడ బంధనములయందు.
అత్యంతసమీపమునకు వచ్చితివి, దేశకాలముల విడనాడి
అంతరాళమును బ్రద్దలుచేసి, హృదయమున కలిసిపోయితివి.
నీ నయనముల నేడు సర్వమును కాంచుచున్నాను.
నీ వేదనను విశ్వమున అనుభవించుచున్నాను.
నీ అదృశ్యహస్తముల నా కార్యములయందు వీక్షించుచున్నాను
నీ వాంఛల నా వాంఛలమధ్య కనుగొనుచున్నాను.
ఇద్దరిమాటల ఇద్దరము సమాప్తము చేసికొనెదము.
ఆరాత్రి నీకు లభింపలేదా అట్టి అవకాశము
వాక్యరహితపు వీడ్కోలు వేదనయందు?
నాలుగుపైపుల వ్యర్థాభిలాషలతో చూచుచుంటిని.
నేడు ఈహృదయ సర్వభావనల క్రింద
నీ నా వాణులు ఒకేస్థానమున కలిసినవి.

అనువాదము :
౧౩-౪-౪౪

౧౫

లక్ష్మీ, నేడు నీకు లేదు అంతఃపురము
మధురమగు సరస్వతీరూపమును నేడు ధరించితివి.
సంగీత శతదళముల దళములపై నిలిచితివి.
మానస సరోవరము నేడు నీ పదతలమున
అందరి ప్రతిబింబములలో నిన్ను రంజిల్లుచేయుచున్నది.
నీ చిత్తసౌందర్యము అడ్డుల పొందుట లేదు—
నేడు అది విశ్వాముమధ్య కలియుచున్నది పులకములతో
సకలానందములతో, సకల కాంతులతో
సకలశుభములతో. నీ కంకణము
కోమల కళ్యాణప్రభను సమర్పించుచున్నది
సకల సతీకరములకు. నీ స్నేహాతురహృదయము
నిఖిల నారీచిత్తముల కరగిపోయెను.
ఆ నీ విశ్వామూర్తి నా అంతరంగమున
లక్ష్మీ సరస్వతీరూపముల పూర్ణరూపమును ధరించెను.

అనువాదము :
౧౩-౪-౪౪

స్మరణ : ౬

౧౬

నీ అన్నిమాటలు చెప్పవైతివి ; చెప్పజాలకపోయితివి
నిన్ను నీవు అణచుకొనియుంటివి, ఓ లజ్జావతీ,
ఇచ్చట ఉన్నకాలమున. హృదయ నిగూఢాశలు
కంఠమెత్తి ఏడ్చుటకు కోరినపుడు,
తర్జనీసంకేతమున రహస్యముగ హెచ్చరించెడిదానవు
వ్యాకులసంకోచమునకులోనై, మరచి అవమానముల
పొందరాదని.
నీ అధికారముల నీరవముగ నిర్మమతతో నిజకరములతో
అలక్ష్యముగ ప్రపంచ సకలముల వెనుక దాచియుంటివి.
లజ్జాతీతవై నేడు మృత్యువున శ్రేష్ఠమైనదానవైతివి—
నా హృదయపద్మపత్రముల కూర్చుండి అందరికి అగోచరముగ
నతనేత్రములతో చెప్పుము నీ జీవితాసమాప్తగాథల
భాషాబాధాశూన్యములైన వాక్యముల.
దేహముక్తమగు నీ బాహులతల
నా హృదయమధ్యమున ఒకతూరి జతపరపుము—
నా చిత్తమున నీ అంతిమాధికారముల నుంచుము.

అనువాదము :
౧౩-౪-౧౯౪౪

౧౭

మృత్యునేపథ్యమునుండి మరల ఏతెంచితివి నీవు
నూతనవధువువేషమున, హృదయవివాహమంటపమునకు
నిశ్శబ్దచరణపాతముతో! క్లాంతజీవితగ్లానులన్నియు
కడిగివేయబడెను మరణస్నానమున.
అపరూప నవరూపమును
జగదీశ్వరి అక్షయకృపచే పొందితివి.
స్మితస్నిగ్ధమగు ముగ్ధముఖముతో ఈ చిత్తరహస్యకాంతిలో
వచ్చి నిలిచితివి నిర్వాక్యవై. ప్రపంచమునుండి వచ్చి
మరణసింహద్వారమున హృదయమున ప్రవేశించితివి
మనోహరీ
నేడు వాద్యములు మ్రోగుటలేదు, ప్రజోత్సవములు
జరుగుటలేదు
దీపమాలలు వెలుగుటలేదు. నేటి ఆనందగౌరవము
ప్రశాంతగభీరస్తబ్ధమై, వాక్యరహితాశ్రుపూరితము.
నేటి ఈ వార్త ఎవరికిని తెలియదు, ఎవరును వినలేదు.
నా హృదయము మాత్రము ఒక ప్రదీపమును వెలిగించు
కొన్నది—
నా సంగీతము మాత్రము ఒంటరిగ సంయోగతానమును
విస్తరించుచున్నది.

అనువాదము :
౧౩-౪-౧౯౪౪

స్మరణ : ౯

౧౮

నాలో నేను అనుభూతినొందుచున్నాను.
నేడు నేను పూర్ణతరుడనని. నీ గౌరవమును
క్షణములో కలిపి, నాలో నొసగుచున్నావు నీవు.
స్పర్శించి ఒసగుచున్నావు నీ చేతులతో
మృత్యుస్పర్శవేధిని నా జీవితమున.
లేవనెత్తితివి నా శోక యజ్ఞహుతాశనమును
నవీన నిర్మలమూర్తిగ. నేడు నీవు సతివి
వహించితివి అనిందితసతీత్వపుజ్యోతిని—
అందు శోకదాహము లేదు, మాలిన్యము లేదు—
క్లాంతిహీన మంగళమహిమల వహించి
నిశ్శేషముగ కలిసిపోయితివి నా చిత్తముతోడి.
అందుననే హృదయసమస్తమునందును అనుభూతి
నొందుచున్నాను.
నా పురుషప్రాణము విస్తరిల్లి వెడలుచున్నది,
నిత్యము అందు మృత్యుహీనయగు కళ్యాణి కలిసిపోయెను.

అనువాదము :
౧౩-౪-౧౯౪౪

P. Gopalam Reddy.

కాళిదాసు : ౧౯

52

P. Gopalam ౧౯

నీవు నా జీవితమున

కలిపితివి మృత్యుమాధుర్యమును.

చిరనిష్క్రమణ కాంతితో

చిత్రించిపోయితివి నా హృదయమును.

అన్నితలంపులలోను లిఖించి వెడలితివి

సూర్యాస్త వర్ణచాతుర్యముతో.

జీవిత దిక్చక్రసీమలు

పొందినవి అపూర్వమహిమల,

అశ్రుధౌత హృదయాకాశమున

కాన్పించుచున్నది దూరస్వర్గపురము.

నీవు నా జీవితమున

కలిపితివి మృత్యుమాధుర్యమును,

నీవు కళ్యాణరూపిణివని

మరణమునే మంగళమొనర్చితివి

జీవిత పర పారమునుండి

ప్రతిక్షణము మర్త్యకాంతిలోనికి

పంపుచున్నావు నీ చిత్తమును

సజల కోమల మూనప్రేమమున,

మృత్యురహస్య మనోహరగృహమున
వాతాయనమున కూర్చుండియున్నావు,
వెలిగించియుంచితివి దీపమును
శాశ్వతవాంఛలచే నుజ్వలమొనర్చి
నీవు కళ్యాణరూపిణివి.
మరణమునే మంగళమొనర్చితివి.

నీవు నా జీవనమరణముల
కట్టివేసితివి రెండు బాహువులతో.
నీ ప్రాణమును అనావృతమొనర్చి
మృత్యుమధ్యమున అమృతముతో కలిపితివి
మరణమును జీవితప్రియముగ
నిజహస్తముల చేసితివి, ప్రియా?
తెరచివేసితివి ద్వారమును
యవనికను లాగివేసితివి
జన్మమరణముల మధ్య
నిస్తబ్ధముగ నిలిచియున్నావు.
నీవు నా జీవనమరణముల
కట్టివేసితివి రెండు బాహువులతో.

అనువాదము :
౧౩-౪-౧౯౪౪
Lover's Gift—43.
పుట ౫౩

౨౦

చూచితిని కొన్ని పురాతన లేఖల
ప్రేమమనోహరములైన జీవితచిహ్నముల
మూడు నాలుగింటిని ;
స్మృతి ఆటవస్తువుల కొన్నింటిని బహుయత్నమున
రహస్యముగ సమకూర్చి, ఇంటియందు ఉంచియుంటివి.
ఏ ప్రబలకాలస్రోతమున, ప్రళయధారలు
తేల్చి కొనిపోవును ఎన్నో రవిచంద్రతారల
వానినుండి నీవు అత్యంతభయమున
ఈ కొన్ని క్షుద్రవస్తువుల హరించి గైకొని
దాచియుంచితివి—మనస్సున చెప్పికొంటివి
'ఎవరికిని ఈ నా ధనముపై అధికారము లేద'ని
అవి నేడు ఎవరికడ ఆశ్రయమును పొందగలవు?
జగత్తునకు అవి ఏమియు కావు, అయినను అవి మిగిలియున్నవి
వానిని నీ ప్రేమ ఎటుల కాపాడియుండెనో
అటులనే నిన్నును నేడు ఎవరును కాపాడలేరా ?

అనువాదము :
౧౪-౪-౪౪

౨౧

ఈ ప్రపంచమున ఒక దినము నవవధూవేషమున
వచ్చి నీవు నా ప్రక్కన నిలిచితివి.
ఉంచితివి నా హస్తమున కంపించు నీ హస్తమును ;
అదేమి అదృష్టపుటాటయా, అకస్మాత్తుగ ఘటిల్లినదా ?
అది కేవలము ఒక్క ముహూర్తమున సంభవింపలేదు,
అనాదికాలముగ దాని ఏర్పాట్లు జరుగుచుండెను.
ఇద్దరి సమ్మేళనమున మనమిద్దరము సంపూర్ణులమగుదుము
ఈ ఆశను వహించియే బహుయుగములుగ వచ్చితిమి.
ఎన్నియో నా ప్రాణమునుండి తీసికొని పోయితివి
ఎన్నియో ఈ జీవనస్రోతమున కిచ్చి వెడలితివి.
ఎన్ని దినములు, ఎన్ని యామినులు, ఎన్నో లజ్జాభయములతో
ఎన్నో లాభనష్టములతో, ఎన్నో జయపరాజయములతో
వేనిని మనము అలసట తెలియక నిర్మించుచుంటిమో
వానిని వెంటగొనువారెవరు, మనమిరువురము తప్ప.

అనువాదము
౧౪-౪-౪౪

౨౨

రమ్ము వసంతమా రమ్ము నేడు నీవు
నా ద్వారముకడకు రమ్ము.
పువ్వులకోయలేదు ఏర్పాటులు భగ్నములాయెను
ఆరిపోయెను దీపము, శూన్యము ఆసనము.
మామక గృహశోభలు లేని మలిన
దీనతల చూచి నవ్వుము.
అయినను వసంతమా, అయినను నేడు నీవు
నా ద్వారముకడకు రమ్ము.

నేడు నా సకల వాతాయనములు
ఉన్నవి— తెరువబడియున్నవి
బాధారహితదినములు పడియున్నవినేడు
ఎట్టి ఆశలునులేవు, ఎట్టి కార్యములును.
దక్షిణవాయువుల తనంతటతాను
చిత్తము ఉయ్యాల ఊగుచున్నది.
శూన్యగృహ సకల వాతాయనములు
నేడు తెరువబడియున్నవి.

స్మరణ : ౧౭

ఎన్నో దినముల నవ్వులు ఏడ్పులు
ఇచ్చో పూర్తియాయెను
నీ ఆకసమున అవి ముక్తిని పొందనిమ్ము
నీ మాయతముల అవి నిశ్వాసముల పొందనిమ్ము
నవనవ రూపముల జన్మ పొందనిమ్ము
వకుళ చంపకముల నవి.
గతదినముల నవ్వులు ఏడ్పులు
అన్నియు పూర్తియాయెను.
నా వక్షమున వేదనలమధ్య
నీ ఉత్సవముల నొనర్పుము.
తెమ్ము నీ హాసముల తెమ్ము నీ మురళిని
తెమ్ము తెమ్ము రాసుల పుష్పపల్లవముల.
తిరిగి తిరిగి పాటలపాడుచు పోనిమ్ము
ఉన్న సకల శకుంతముల
నా వేదనను ధ్వనిత మొనర్చుచు
నీ ఉత్సవముల నొనర్పుము.

పుట ౫౭

కాళిదాసు : ఆఁ

ఆ కలరవములలో నా అంతరంగమునసే
పొందెద పొందెద ప్రత్యుత్తరమును.
దేవలోక భూలోకములలో గుమిగూడి
నీ సమీరములు కోలాహలముల చేసినపుడు
నవ్వుచు నవ్వుచు మరణద్వారములను
మాటి మాటికి కదల్చివేయును.
ఆ కలరవములలో నా అంతరంగమునసే
పొందెద పొందెద ప్రత్యుత్తరమును.

అనువాదము :

ఆఁ-ఔ-ఔ

౨౬

అనేకముల ఎద్ది ఏక మొనర్చునో
విచిత్రముల సరసముగ ఎద్ది కావించునో
తన క్షుద్ర తర్జనీ శాసనమున ఎద్ది ప్రభుతను కొనితెచ్చునో,
వివిధప్రయాస క్షుబ్ధములగు దివసముల
గొని తెచ్చునో నెమ్మదిగ
సుప్తినిబిడములగు శాంత స్వర్ణసంధ్యా తిమిరములకు,
ధ్రువతారాదీపదీప్తమగు సంతృప్త ఏకాంతావసానమునకు.
ఒక్క గేయముతో బహువాక్యవ్యాకులతల
వేదనాసుధారసమున ముంచివేయునో
అట్టిప్రేమనుండి, ప్రియా, నన్నువంచిత మొనర్చి ఉంచకుము.
అనుదినము మేల్కొనియుండుము నాదినాంత
కంకణ కనక కిరణమై
నిద్రాంధకారపటమున స్వర్ణస్వప్నముల చిత్రించియిమ్ము.
నీ చరణపాతము నా నిస్తబ్ధసాయాహ్న కాశమున
ఈషదరుణముగ లత్తుక లేని కాంతితో
నిశ్శబ్దముగ పట్టువడును.
అనిమేషనయనాకర్షణమున ఈ జీవితమును కొనిపోవుదువు
నిజ కష్ట్యాంతరాళమునకు, పరిపూర్ణ మరణ సమీపమునకు.

అనువాదము :
౨౯-౪-౪౪

౨౪

నేడు నీవు నిద్రింపుము, నేను మేల్కొనియుండెద
ద్వారమున ప్రదీపమును వెలిగించియుంచెదను.
నీవు ప్రేమించియుంటివి, నేడు ఏకాకినగునన్ను
ప్రేమించవలసి యున్నది.
నా కొరకై ఇక యెన్నడును నీవు అలంకరించుకొన పనిలేదు.
నీకొరకై నేను
ఇకనుండి హృదయమును అలంకరించి పుష్పరాజిచే
నింపెదను దినయామినుల.
ఎన్నెన్నిదినములు నీబాహువులు శ్రాంతి దుఃఖముల మరచి
సేవలచేయుచు వెడలినవో
నేడు వానిని సకలకర్మములనుండి తప్పించి
శిరమున వహించి ఉంచుకొనెదను.
ఈ మారు నీ పూజల సమాప్తమొనర్చి వెడలితివి
ప్రాణమనముల సమర్పించి
ఇప్పటినుండి నా పూజలగైకొనుము, చతుస్సలిలముల
నా సవగానముల.

అనువాదము :
౨-౫-౪౪

62